

# నవభూమి

## తెలంగాణ

అనుబంధం

27 సెప్టెంబర్,2024 శుక్రవారం పేజీలు:8

www.epaper.navabhoomi.in


# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజనీర్లదే కీలక పాత్ర

❑ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి





**హైదరాబాద్, సెప్టెంబర్ 26, నవభూమి ప్రతినిధి-** కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకొని తమ కెరీర్లను నిర్మించుకోవాలని అన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడెమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్) లో టీజీపీఎస్సీ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బీ శాఖ ఇంజనీర్లకు శాఖపరమైన అవగాహన కల్పించేందుకు నిర్వహిస్తున్న 5 రోజుల ఒరియెంటేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రారంభించిన మంత్రి నూతన ఇంజనీర్లకు మార్గనిర్దేశనం చేశారు. గత పదేండ్లలో రాష్ట్రం అనేక ఇబ్బందులు పడ్డట్టే.. ఆర్ అండ్ బీ శాఖ సైతం నియామకాలు జరగక, ఇంజనీర్లు లేక పనులను పర్యవేక్షించే పరిస్థితిలేక ధైన్యంగా కాలం వెల్లదీసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పది మండలాలకు ఒక్క ఇంజనీర్ అందుబాటులోలేని దుర్భర పరిస్థితులను ఆర్ అండ్ బీ శాఖ చూసిందని ఆయన అన్నారు. అందుకే టీజీపీఎస్సీ ద్వారా నియామకమైన 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లలో ఆర్ అండ్ బీ శాఖకు కేటాయించబడిన 156 మంది ఏ ఈ లను ఫీల్డ్ లోకి పంపించేందుకే ఒరియెంటేషన్ తరగతులను నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణ పునర్నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకం. కొందరు పాలకులు, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థం యావత్ ఇంజనీర్లందరికి మాయని మచ్చగా మారింది. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్యనో, నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్ వంటి ఇంజనీర్లను ఆదర్శంగా తీసుకోవాలి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్లను కాదని మీ అందరిని కోరుకుంటున్నా. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కట్టిన వెంటనే కూలిపోయి ఇంజనీర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసిన సంఘటనలను మనం చూసాం.. దయచేసి అలాంటి ఇంజనీర్లను కనీసం కలలోకి కూడా రానివ్వకండని నేను సలహా ఇస్తున్నా. విశ్వేశ్వరయ్య వంటి ఇంజనీర్లు రూపొందించిన ప్రణాళికలు ఇవ్వాల్టికి కూడా మనల్ని రక్షిస్తున్నాయి ఒకరోజు విశ్వేశ్వరయ్య పని నిమిత్తం ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి ట్రైయిన్ లో వెళ్తుంటారు. ట్రైయిన్ కొద్దిదూరం ప్రయాణించిన తర్వాత విశ్వేశ్వరయ్య గారు చైన్ లాగి ట్రైయిన్ ను ఆపేస్తాడు. ట్రైయిన్ లో ఉన్న బ్రిటీషర్లంతా విశ్వేశ్వరయ్య ఎందుకు ట్రైయిన్ ఆపారో అర్థంకాక చూస్తుంటారు. ఇంతలో ట్రైయిన్ సిబ్బంది వచ్చి.. విశ్వేశ్వరయ్యను పట్టుకొని చైన్ ఎందుకు లాగారని ప్రశ్నిస్తారు. అందుకు విశ్వేశ్వరయ్య కొద్ది దూరంలో నాకు రైలు పట్టాలు విరిగినట్లు అనుమానంగా ఉంది. ట్రైయిన్ నడుస్తున్నప్పుడు శబ్ధం మారిందని వివరిస్తారు. ట్రైయిన్ సిబ్బంది కొంత దూరం పట్టాలను పరిశీలించి నిజంగానే పట్టాలు విరిగినట్టు గుర్తిస్తారు. విశ్వేశ్వరయ్యను అభినందిస్తారు. మీరంతా విశ్వేశ్వరయ్యలా అత్యంత శ్రద్ధతో భక్తితో విధులు నిర్వహించాలని నా సూచన. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం మీ కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉంది. మీరంతా మీకు అప్పగించిన పనిని నిబద్ధతతో చేస్తే మన రాష్ట్రం ప్రగతిబాటన సాగుతుంది. రాష్ట్ర ప్రజలకు మెరుగైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో రాష్ట్ర ప్రగతిలో కీలకమైన సూపర్ గేమ్ ఛేంజర్ లాంటి ఆర్ ఆర్ ఆర్ పాటు, టిమ్స్ హాస్పిటల్ భవనాలు, జిల్లాల్లో పరిపాలనపరమైన భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. మీరంతా కొత్తగా ఎంపికై ఉద్యోగాల్లోకి చేరుకుంటున్న ఈ సమయంలో ఒక ఇంజనీర్ గా నా సలహా ఎంటంటే. మీరు నిర్మించేంది కేవలం రోడ్డో, బ్రిడ్జినో, భవనమో కాదు. అది లక్షల మంది అవసరాలు తీర్చే ఒక కట్టడం అన్న సంగతిని గుర్తెరగాలని కోరుకుంటున్న. అప్పుడు మాత్రమే మీరు నాణ్యమైన నిర్మాణాలను చేపడతారని నేను విశ్వసిస్తున్నాను. మీరు చేయిస్తున్న ప్రతీ పని మాదో, మీదో కాదు.. రాష్ట్ర ప్రజల సంపదను బాధ్యతగా వారి కోసం వినియోగించే ఒక యజ్ఞంగా చూడాలని నేను కోరుకుంటున్నాను. రిక్రూట్మెంట్లను వేగవంతం చేసి పోస్టింగులు ఇచ్చాము. గత ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని ఆగం చేసింది. గత ప్రభుత్వం 10 మండలానికో ఇంజనీర్ కూడా లేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొస్తే... మేం రిక్రూట్మెంట్లు పూర్తి చేసి ఆర్ అండ్ బీ ని పటిష్టం చేస్తున్నాం.నేను 24 గంటలకు ప్రజలకు అందుబాటులో ఉంటా. మీకు కూడా ఏదైన సమస్య ఉంటే నాకు చెప్పండి వెంటనే పరిష్కరిస్తా. మీరు, మేం అంతా ఒక కుటుంబంలా పనిచేసి రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టిద్దాం. ? రాష్ట్ర అభివృద్ధి పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం. పదేండ్లు విధ్వంసమైన తెలంగాణను పునర్నిర్మిస్తాం

# రు.4కోట్ల 70లక్షలతో రాత్రికి రాత్రిరే పరారైన దంపతులు

❑ బాధితుల ఆందోళన

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నవభూమి ప్రతినిధి)** రు.4కోట్ల 70లక్షల రూపాయలతో రాత్రికి రాత్రి రే దంపతులు ప్రాణాలైనా సంఘటన జీడిమెట్ల ఫోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది.పోలీసుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.కుత్బల్లాపూర్ పరిధీలోని వెంకటేశ్వర్ నగర్ లో ఉంటున్న నాగమ్మ నాగయ్య దంపతులు గత 12 సంవత్సరాలుగా లక్ష నుంచి పది లక్షల వరకు చిట్టి లు నడుపుతున్నారు. చిట్టి డబ్బు లు వసూలు చేసినట్లు చేసి, నమ్మిస్తు, పోతున్నారు. గత రెండు రోజులనుంచి నాగమణి దంపతులు కన్పించక పోవడంతో సైబరాబాద్ సిపికి బాధీతులు కలిసి, ఫిర్యాదు చేశారు. లాభం లేకపోగా, భాధీతులు అందరు కలిసి, ప్లే కార్డు లు పట్టుకొని నినాదాలు చేశారు. పరారైనా దంపతులను పట్టుకొని ,డబ్బు లు ఇప్పించాలని కోరారు.జీడిమెట్ల పోలీసులు భాధీతులు ఇచ్చి ఫిర్యాదు మెరుకు దంపతులపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు






# అక్రమ నిర్మాణాలపై మాజీ మంత్రి కేటీఆర్ని ప్రాసిక్యూట్ చేయాలి

- ❑ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- ❑ రేవంత్ సోదరుల గురించి ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఖబడ్దార్
- ❑ కబ్జాకోరు కూకట్‌పల్లి ఎమ్మెల్యేను పక్కన పెట్టుకొని కబ్జాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది
- ❑ పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాకు గురయ్యాయో లెక్కలు తీద్దామా అని సవాల్
- ❑ చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతులు ఇచ్చింది మీరు కాదా..?



**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 26, (నవభూమి ప్రతినిధి) :** బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్లలో ఇచ్చిన అనుమతులు అక్రమ నిర్మాణాలపై మాజీ మంత్రి కేటీఆర్ నీ ప్రాసిక్యూట్ చేయాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గంలో పర్యటిస్తూ ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం గాంధీ భవన్ లో మీడియా సమావేశంను ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడు..హైదరాబాద్ నగరాన్ని బాగు చేయండి, హైడ్రా పేరుతో భయపెట్టొద్దు, అక్రమ కట్టడాల పేరుతో సామాన్యుల్ని భయపెడుతున్నారని, అయ్యప్ప సొసైటీ లో ముఖ్యమంత్రి సోదరులు అరాచకం సృష్టిస్తున్నారని కేటీఆర్ పనికి మాలిన మాటలు మాట్లాడారని కేటీఆర్ వ్యాఖ్యలపై విమర్శలు గుప్పించారు. రేవంత్ రెడ్డి సోదరుల మీద ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే కబడ్దార్ అంటూ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు 2014 లో జేసీబీలు పెట్టి అయ్యప్ప సొసైటీ కూల్చేస్తాం అని నాటకాలాడి ఎందుకు కూల్చలేదని ప్రశ్నించారు. గతంలో నాళాల పై 28 వేల అక్రమ కట్టడాలు ఉన్నాయని చెప్పింది మాజీ సీఎం కెసిఆర్ కాదా అని అన్నారు. మీరు అధికారంలో ఉన్న పదేళ్లలో 28 వేలు కాస్త 58 వేల అక్రమ కట్టడాలయ్యాయని గుర్తు చేశారు. కూకట్ పల్లికి వచ్చావు కేటీఆర్..నీ పక్కనే కబ్జా కోరైన మీ పార్టీ స్థానిక ఎమ్మెల్యేని కూర్చోపెట్టుకుని అక్రమ నిర్మాణాలు, కబ్జాల గురించి మాట్లాడటపై స్థానిక ప్రజలు ముక్కు మీద వేలేసుకుంటున్నారని హేళన చేశారు. కూకట్ పల్లి లో గత పదేళ్లలో ఎన్ని చెరువులు కబ్జాలు అయ్యాయో అని లెక్క తిద్దామా అని సవాల్ విసిరారు. కేటీఆర్ మీరు మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మీరు కూకట్ పల్లి వచ్చారు..చెరువుల్లో అక్రమ కట్టడాలకు అనుమతులు ఎవరిచ్చారు మీరు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ యాదవ్, లింగం యాదవ్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎం జివివి సత్యనారాయణ బాధ్యతల స్వీకరణ



వెంకటాపురం నూగూరు :- నవభూమి ములుగు జిల్లా, వెంకటాపురం మండలంలో ఇన్ ఛార్జి ఎంఈఓ గా వెంకటాపురం జెడ్పి పాఠశాల హెచ్.ఎం జి.వి. వి సత్యనారాయణ స్వీకరించారు. వారికి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు

# పేదరికం ఉన్నంతకాలం ఎర్రజెండా ఉంటుంది

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య



**కురవి సెప్టెంబర్ 26 నవభూమి:** గ్రామ శాఖ మహాసభలు రాజోలు గ్రామ కమిటీ గ్రామ కార్యదర్శి నాళం వెంకన్న ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం అయ్యాయి.అనంతరం శాఖ మహాసభలో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో, పేదరికం పెరిగిపోయిందని,అటెండర్ పోస్టలకు, పీజీ చదువుకున్న నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకున్నారని వారన్నారు, బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత, నిరుద్యోగం బాగా పెరిగిందని, నిత్యవసర సరుకుల ధరలు బాగా పెంచారు, బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పిగొట్టాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు, సిపిఎం కురవి మండల కార్యదర్శి మల్లెడి కోటయ్య, షేక్ మల్సూర్,పిట్టల వెంకన్న, నల్లపు సుధాకర్, గొల్లపల్లి కృష్ణ, రాయాలా మనోహర్, నాలంవెంకన్న,పోతిగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, కడియం సత్యం, మాలో త్ కిషన్ నాయక్, పార్టీ సభ్యులు పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకపర్చిన వ్యక్తిపై కేసు నమోదు

### విచారణపై వెళ్లిన అధికారి ముందు చచ్చిపోతానంటూ బెదిరింపులు


### నేరస్తుడిపై రెండు కేసులు నమోదు: బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి

**బయ్యారం-నవభూమి:** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం కస్తూరి నగరం గ్రామ పరిధిలో ఏఎన్ఎం గా విధులు నిర్వహిస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి అదే గ్రామానికి చెందిన దారావత్ మోహన్ తన విధులకు ఆటంకపరిచాడని, బూతులు తిట్టి అవమానపరిచాడని గత నెల 13వ తారీకునా బయ్యారం పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చెయ్యగా కేసు నమోదు చేయడం జరిగింది. అలాగే ఆ కేసు దర్యాప్తు లో భాగంగా నెరస్థల పంచనామా మరియు సాక్షుల విచారణ నిమిత్తం వెళ్లిన విచారణ అధికారి చట్టపరమైన విధులను అడ్డగిస్తూ చచ్చిపోతానంటూ బెదిరించగా %ూవష 226 దీచీూ% ప్రకారం మరొక కేసు నమోదు చేయడం జరిగింది. ఈ రెండు కేసుల్లో నిందితుడైన బయ్యారం మండలం కస్తూరి నగర్ గ్రామవాసి ధరావత్ మోహన్ తండ్రి రాంజీ (44) ని ప్రభుత్వ ఉద్యోగుల యొక్క చట్టపరమైన విధులను అడ్డగిస్తూ చచ్చిపోతానంటూ బెదిరించగా నూతన చట్టాల ప్రకారంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశామని స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కోగిల తిరుపతి తెలిపారు.

# ఫలించిన తాండ్ర వీరేందర్ రెడ్డి పోరాటం

- స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను జనావాసాలకు దూరంగా తరలించాలి
- 10న హైకోర్టు తుది తీర్పు వెల్లడి

**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** పచ్చని పంట పొలాలలో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను నెలకొల్పడంతో పంటలు పండక రైతులు రోడ్డున పరిశ్రమలను మూసివేయాలని పోరాటాలు చేసినా నాడు ఫలితం దక్కలేదు.2005 సంవత్సరంలో మండల పరిధిలోని పాపిరెడ్డి గూడ గ్రామానికి చెందిన ప్రముఖ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి తో కలిసి రైతులు నియోజకవర్గంలోని స్పాంజ్ ఐరన్ పరిశ్రమలను మూసివేయాలని హైకోర్టులో ఫిల్ దాఖలు చేశారు. నాటి నుంచి సాగిన పోరాటంలో రైతులకు అనుకూలంగా ఈనెల 10వ తేదీన తీర్పు రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. చీఫ్ జస్టిస్ హాలోక్ అరధే, శ్రీనివాసరావు కూడిన హైకోర్టు ప్రత్యేక బెంచ్ ఈనెల 10వ తేదీన తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరం పరిధిలో ఉన్న పరిశ్రమలను సంవత్సరం లోపల ఇతర ప్రాంతాలకు తరలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అధికారులకు ధర్మాసనం సూచించింది.పంట పొలాలలో పరిశ్రమలను నెలకొల్పడంతో కాలుష్యం నియంత్రణ కొనసాగిస్తున్నారా లేదా అనే విషయాన్ని రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ రెండు నెలల లోపల నివేదిక సమర్పించాలని తీర్పులో వెల్లడించారు. పరిశ్రమల వల్ల నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వెల్లడించారు. సంవత్సరాల తరబడి రైతులు పరిశ్రమలను మూసివేయాలని ధర్నాలు నిర్వహించిన ఎవరు పట్టించుకోలేదు. సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతుల తరఫున పోరాడి నేడు అనుకూలంగా తీర్పు రావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ఇప్పలపల్లి గ్రామ శివారులో ఉన్న ఐరన్ పరిశ్రమ వల్ల చుట్టుపక్కల గ్రామాల రైతులు నష్టపోయారు. ఈ తీర్పు వల్ల ఇలాంటి పరిశ్రమాలు ఈ ప్రాంతం నుండి తరలిపోయేందుకు అవకాశం ఉన్నట్లు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి

- సందర్భంగా ఘన నివాళులర్పించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**వికారాబాద్ సెప్టెంబర్ 26 నవభూమి జిల్లా ప్రతినిధి-** నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 – సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ "దొరోడు ఏం చేస్తాడ్రా' అని మొక్కవోని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. కాలినడకన వెళ్లి దొరకు సవాలు విసిరింది. అయిలమ్మ భూపోరాటం విజయంతో పాలకుర్తి దొర ఇంటిపై కమ్యూనిస్టులు దాడిచేసి ధాన్యాన్ని ప్రజలకు పంచారు. అలాగే 90 ఎకరాల దొర భూమిని కూడా ప్రజలకు పంచారు. అయిలమ్మ భూపోరాటంతో మొదలుకొని సాయుధ పోరాటం చివరి వరకు నాలుగు వేలమంది ఉత్పత్తి కులాల వారు అమరులయ్యారు అని అన్నారు. 10 లక్షల ఎకరాల భూమి పంపకం జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, మరియు బీసీ నాయకులు మై బీసీ మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించే నివారణ తెలియజేశారు

# వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలి

**నర్సాపూర్ నవభూమి:** వడ్డెరుల సమస్యలు పరిష్కరించాలని కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపటి రాజు, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తిరి మారయ్యతో కలిసి గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరుపటి జైపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారయ్య మాట్లాడుతూ కొల్చారంలో ఫారెస్ట్ అధికారులు వడ్డెరులను రాళ్లు కొట్టకుండా అడ్డుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కాగా గ్రామంలోని వడ్డరులు స్థానిక తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో తరాలుగా రాయి కొట్టి జీవనం సాగిస్తున్నారన్నారు. ఇటీవల నూతనంగా వచ్చిన బీట్ ఆఫీసర్ వారిని రాళ్లు కొట్టనీయడం లేదని, దీంతో వారి ఉపాధి దెబ్బతింటుందని, వారి కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. వడ్డరులకు రాళ్లు కొట్టడం తప్ప మరో పని రాదన్నారు. ఈ విషయమై తాము తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ను కలువగా సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు లేఖ రాశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, కొల్చారం మండల అధ్యక్షుడు జరుపటి



రాజు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన ప్రజాప్రతినిధులు



**వికారాబాద్ సెప్టెంబర్ 26 నవభూమి జిల్లా ప్రతినిధి–** పుట్టినరోజు వేడుకలకు రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులు బుధవారం హాజరయ్యారు నవాబుపేట్ మండల్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అధీనంలో నారగూడ కాంగ్రెస్ పార్టీ నాయకుడు "ఎల్వర్తి దశరథ్ కుమారుడు చిరంజీవి 'శ్రీయాంష్" మొదటి పుట్టినరోజు వేడుక సందర్బంగా మాణిక్ రెడ్డి ఫంక్షన్ హాల్ పర్వేద శంకర్ పల్లి లో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి నిండు నూరేళ్లు హా భగవంతుడు ఆశీస్సులతో అహిరారోగ్య సుఖసంతోషలతో జీవించాలని ఆశీర్వదించటం జరిగిందిమండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ రాజు జాంగిర్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం: సంగన్నగారి శంకర్ గౌడ్



**నర్సాపూర్ నవభూమి:** కొల్చారం మండలంలోని సంగాయిపేట గ్రామానికి చెందిన ఎంబరి విటల్ గుండెపోటు కారణంగా మృతి చెందాడు. కాగా గురువారం వారి కుటుంబాన్ని స్థానిక నాయకులు సంగన్నగారి శంఖర్ గౌడ్ పరామర్శించి వారికి 30 కేజీల బియ్యం మరియు మూడు వేల(3000 )రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఆ కుటుంబానికి ఎల్లవేళలా తనవంతు సాయం అందజేస్తానని శంఖర్ గౌడ్ ధైర్యాన్ని నింపారు, ఈ కార్యక్రమంలో సంగన్నగారి ఆగంగౌడ్ , మధుసూదన్ గౌడ్, దర్జీ రాజు, మన్నె రాధాకృష్ణ, పైతర వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**చొప్పదండి,సెప్టెంబర్ 26 (నవభూమి):** చొప్పదండి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ లో నివాసముంటున్న బాధిత కుటుంబానికి సామాజికవేత్త తూడి లచ్చన్న ఆర్థిక సాయం అందించారు. బుర్ర రాజు అనే వ్యక్తి గత నెల రోజుల క్రితం ఆకస్మికంగా మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. వీరి కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది. దీనికి స్పందించిన గంగాధర మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సామాజికవేత్త లచ్చన్న ఆ నిరుపేద కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి సాయం అందించిన లచ్చన్నను పలువురు కాలనీవాసులు అభినందించారు. బైరి శ్రీధర్, బత్తుల లక్ష్మీనారాయణ, మనోహర్, రాజశేఖర్, పెద్ది మహేష్, బొంగోని రాజు, కర్ర కాంతం, సంపత్, తిరుపతి చారి తదితరులు పాల్గొన్నారు.



# డ్వాక్రా సంఘాల మహిళల నుండి యథేచ్ఛగా వసూళ్ల

- రుణాలు మంజూరు చేపిస్తే కమిషన్ ఇవ్వాల్సిందేనని డిమాండ్
- ఒక్కొక్క సంఘం నుండి 10 నుండి 20 వేలు వసూళ్లు
- డ్వాక్రా రుణాల్లో సిఏలు-సిసిలు చేతివాటం చూపిస్తున్నారని ఆరోపణలు
- ఎవరికైనా చెబితే గ్రూపులో నుంచి తీసివేస్తామంటూ బెదిరింపులు
- ఉన్నతాధికారుల సహకారంతోనే దందా నడుస్తుందని గుసగుసలు




**బయ్యారం–నవభూమి సెప్టెంబర్ 26:** గత ప్రభుత్వాలు గ్రామీణ మహిళా సంఘాల మహిళలకు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి 10 మంది మహిళలను ఒక గుంపుగా తయారుచేసి మహిళా సంఘం గా ఏర్పాటు చేయడం జరిగింది. మహిళా సంఘాలకు సంబంధించిన గ్రూపులపై ఆయా గ్రామాలకు చెందిన సీఏలను ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యంలో ఖాతా బుక్కులను,తీర్మానాలను రాసి సంఘాలను సక్రమంగా నడిపించవలసిన బాధ్యత వారిది. కానీ నిర్వాహకులు కొందరు అక్రమార్గంలో వెళ్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహిళా సంఘాల్లో ఎక్కువగా నిరక్షరాశులు ఉండడం వారి అమాయకత్వాన్ని ఆసరగా చేసుకుని తప్పుడు లెక్కలతో మోసం చేస్తున్నట్లు విమర్శలు వేలువెత్తుతున్నాయి. శ్రీనిధి లో వచ్చే డబ్బులను కూడా అందరికి చెప్పకుండా కొందరితోనే సంతకాలు పెట్టించుకుని ఒకరికొ,ఇద్దరికో ఇప్పిస్తున్నారని అంటున్నారు. మండల పరిధిలో ఉన్న గ్రామాల్లో ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తున్న మహిళా మండలిలో పనిచేసే సిఎ,సీసీలు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో బ్యాంకుల నుంచి వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాల ద్వారా మహిళలకు ఇవ్వడం జరుగుతుంది కానీ మహిళా సంఘాలలో పనిచేసే సీఏలు దీనిని ఆసరాగా చేసుకొని బ్యాంకుల నుంచి డబ్బులు ఇప్పియాలంటే కొంతమేర మాకు డబ్బులు ఇవ్వాల్సిందేనని మహిళా సంఘాల సభ్యులను ఇబ్బంది పెడుతున్నారు.మండలంలో ఉండే డ్వాక్రా మహిళలకు బ్యాంకులలో రుణాలు ఇప్పించే బాధ్యత సీఏ లాది. కానీ బ్యాంకుల నుంచి రుణాలు ఇప్పించిన తర్వాత లక్షకు ఇంత అని మహిళా మండల సభ్యులు నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారు. మీకు ఎందుకు ఇవ్వాలని అడుగుతే ఇవ్వకుంటే మీకు బ్యాంకు నుంచి రుణాలు ఇప్పించమని,మీ బుక్కులు మీరే రాసుకోండని బెదిరిస్తున్నారని డ్వాక్రా గ్రూప్ మహిళలు ఆరోపణలు చేస్తున్నారు. సిఏల పనితీరును నిత్యం సీసీలు పర్యవేక్షణలో జరుగుతుంది కానీ సీసీలు కూడా సీఏలతో కుమ్మక్కైనట్లు డ్వాక్రా సంఘాల మహిళలు గ్రామాల్లో అక్కడక్కడ మాట్లాడుకుంటున్నారు. నిత్యం కూలీ పనులు చేసుకుంటూ నెల నెల డ్వాక్రా గ్రూపుకు డబ్బులు కడుతూ కొంతమేర ఉపశమనం పొందుతున్న మహిళా సంఘాల సభ్యులను ఈ విధంగా ఇబ్బంది పెట్టడం సరికాదని అంటున్నారు. వీటి గురించి బయటకు వచ్చి చెప్పాలంటే భయపడుతున్నారంటే అంత భయానికి గురి చేస్తున్నారని డ్వాక్రా మహిళలు మదన పడుతున్నారు. ఈ విధంగా వ్యవహరిస్తున్న వారిపై ప్రభుత్వం, పై అధికారులు సైతం నిఘా పెట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు..

# మహనీయుల జీవితాలు స్ఫూర్తిదాయకం

- ధైర్యం ఆత్మవిశ్వాసానికి ప్రతీక చాకలి ఐలమ్మ
- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** ఉద్యమ స్ఫూర్తి ప్రదాత గొప్ప పోరాట యోధురాలు తెలంగాణ పౌరుషాన్ని, పోరాట స్ఫూర్తిని చాటి చెప్పిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె ఆశయ స్ఫూర్తితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం, వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. నాయకులు , అధికారులు విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టరేట్ ప్రక్కన గలవీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లతో కలిసి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి వారు చేసిన పోరాటాల గురించి కొనియాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని ప్రదాత చాకలి ఐలమ్మ అని కొనియాడారు.

ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని ఉద్బోధించారు.





కార్యక్రమంలో టిజిఐఐసి నిర్మలా జగ్గారెడ్డి ,వెనుక బడిన తరగతుల శాఖ అధికారి జగదీష్, రజక సంఘం ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# షిరిడి సమాచార కేంద్రం విజయవాడలో ఏర్పాటు చేయాలి

**సత్తుపల్లి, నవభూమి, సెప్టెంబర్ 26 :** షిరిడి సాయి సంస్థాన్ ట్రస్ట్ సమాచార కేంద్రాన్ని విజయవాడలో ఏర్పాటు చేయడం ద్వారా సాయి భక్తులకు సౌకర్యంగా ఉంటుందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ మాజీ డైరెక్టర్ భీమిరెడ్డి పుల్లారెడ్డి గురువారం షిరిడీలో ట్రస్టు ఉప కార్య నిర్వహణ అధికారి తుకారం భావులే కు వినతి పత్రం అందించారు. రెండు తెలుగు రాష్ట్రాల నుండి సాయినాధుని దర్శనం కోసం ఎక్కువమంది భక్తులు వస్తున్నారన్నారు. హైదరాబాదులో మాత్రమే సమాచారం కేంద్రం ఉందన్నారు. బెంగళూరులో సమాచార కేంద్రం ఏర్పాటు చేస్తే ఆలోచనలో ఉన్న షిరిడి సంస్థాన్ ట్రస్ట్ విజయవాడలోనూ ఏర్పాటు చేయాలని కోరారు. లక్షలాది మంది భక్తులకు ఈ సమాచార కేంద్రం ద్వారా ఉపయోగం ఉంటుందన్నారు.

# చాకలి ఐలమ్మ 129వ జయంతి



**చొప్పదండి, సెప్టెంబర్ 26( నవభూమి):** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ నీరజ మాట్లాడుతూ భూమి కోసం అణచివేత నుంచి విముక్తి కోసం నాటి సాయుధ రైతాంగ పోరాటాన్ని మలుపు తిప్పిన వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. చాకలి ఐలమ్మ మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆమె పట్టుదల పోరాటంతో నిండి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నాగరాజు, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, మేనేజర్ ప్రశాంత్ కుమార్, నాయకులు సాంబయ్య, గంగయ్య, మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జన్మదిన వేడుకలు

### విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఫోరం నాయకులు



**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం సందర్బంగా నివాళులు అర్పించిన ఫోరమ్ నాయకులు. తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్బంగా ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి లో గురువారం నాడు ఐలమ్మ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్బంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, నిజాం నిరంకుశ పాలనలో భూస్వాములు, పెత్తందర్ల అరాచకాల పై నిరు పేదల భూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం. అహర్నిశలు పోరాటం చేసిన వీరనారి గా ఐలమ్మ అనేక పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారని ఆమె ఆశయం సాధనకోసం నేటి పాలకులు కృషి చేయాలని అభివృద్ధి పేరుతో, మైనింగ్ పేరుతో నిరుపేదల పంట భూములు బలవంతగా సేకరించాటం తగదు అని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం మహిళా యూనివర్సిటీ కి ఐలమ్మ పేరును ప్రతి పాదించడాన్ని ఫోరమ్ స్వాగత్తిస్తుందని అన్నారు.ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, సహ కార్యదర్శి శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు సాయి వరాల బహుజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన అంబటి వీరభద్రం

**కురవి సెప్టెంబర్ 27 నవభూమి:** మండలంలోని మొద్దుగలగూడెం గ్రామానికి చెందిన దయ్యాల వెంకయ్య మృతి చెందడంతో ఆయన మృతదేహానికి కురవి మండల పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబాలను ఓదార్చారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్,రజనికాంత్,సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు,ఇస్లావత్ సుధాకర్ నాయక్, కురవి మండల యూత్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

- బహుజన పోరు బిడ్డ చాకలి ఐలమ్మ
- రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు

**కాటారం,సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రం లో గురువారం ఉదయం కాటారం రజక సంఘం ఆద్వర్యంలో గారెపల్లి చౌరస్తా లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.బహుజన పోరు బిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని కాటారం మండల రజక సంఘం నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు పెనుగొండ రాజయ్య మాట్లాడుతూ నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా పోరాటం సాగించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.రజక వృత్తి లోని పేద,బడుగు,బలహీన



వర్గాలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు ఇంకా సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పైడాకుల సతీష్, పైడాకుల మహేందర్,నడికుంట లింగయ్య,మూసావూర్ ఐలయ్య,కల్లగుంట సురేష్ బాబు, గుండ్లపెల్లి హరీష్, అశోక్, కనుకుల పవన్, పున్నం శంకర్ ,పెనుగొండ శ్రీను ,పున్నం రమేష్,పెనుగొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు పడక గదుల నిర్మాణపు పనులు

# వేగవంతంగా పూర్తి చేయాలి

- వర్షాలు దెబ్బతిన్న రోడ్లు మరమ్మతులు చేపట్టాలి.
- అంగన్వాడి పాఠశాలలు, గురుకుల పాఠశాలలో అవసరమైన మరమతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.
- వివిధ ఇంజనీరింగ్ శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** జిల్లాలోని వివిధ ప్రాంతాలలో నిర్మిస్తున్న రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. గురువారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరం లో జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో నిర్మిస్తున్న రెండు పడక గదులు ఇండ్లు సకాలంలో పూర్తి చేసి ప్రభుత్వానికి అందించాలని గృహ నిర్మాణ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను కలెక్టర్ ఆదేశించారు. కట్టుబడి పూర్తికావస్తున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం వేగంగా పూర్తి చేయాలన్నారు. నారాయణఖేడ్ డివిజన్లోని జూకల్ శివారు గ్రామంలో పూర్తిగా వస్తున్న రెండు పడక గదుల ఇండ్లను, జహీరాబాద్ డివిజన్ హోతి. కె, గ్రామంలోని రెండు పడక గదుల ఇండ్లు వేగవంతం చేయాలన్నారు. రెండు పడక గదుల పనులు వేగవంతంగా పూర్తి చేయడానికి కావలసిన బడ్జెట్ ప్రతిపాదనలు సిద్ధం చేసి హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ కి పంపించాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ మేనేజర్ శ్రీనివాస రావు ను ఆదేశించారు . జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న రోడ్లన్నీ వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంగన్వాడి బిల్డింగ్స్ లలో టాయిలెట్స్, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు వేగవంతం చేయాలన్నారు. పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు కు సకాలంలో బిల్లులు చెల్లించాలన్నారు. మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా క్యాంటీన్లు వెంటనే ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఎస్పీ కార్యాలయం, జిజిహెచ్, ఇంకా జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లు ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. మునిపల్లి మండలంలోని తహసీల్దార్ ఆఫీస్ , ఎంపీడీవో కార్యాలయం, రైతు వేదికల వద్ద ఉపాధి హామీ పథకంలో , సిసి రోడ్లు నిర్మాణ పనులను చేపట్టాలని గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ జగదీష్, జిల్లా గ్రామీణ భివృద్ధి అధికారిణి జ్యోతి, పి డి మెప్మా అధికారిణి గీత, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్ అండ్ బి అధికారులు, సంబంధిత శాఖల ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం

- ఎమ్మెల్యే చింతా ప్రభాకర్
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** తెలంగాణ దిక్కర స్వరానికి నిలువుటద్దం, మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూలమాల వేసి నివాళులర్పించారు.. తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర అత్యంత కీలకమని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కొనియాడారు.. ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒక గొప్ప ప్రేరణగా నిలిచిందని అన్నారు... కార్యక్రమంలో నాయకులు కాసాల



బుచ్చిరెడ్డి ,పట్నం మాణిక్యం, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, జీవి. శ్రీనివాస్ ,రాధాకృష్ణ ,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ , శ్రవణ్ రెడ్డి , ప్రేమనందం , చింటూ ,పరుశురాం , మనీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

## వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి




**మర్పల్లి నవభూమి-** అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమంజసం కాదని కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి ఒక ప్రకటన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మూడు రోజుల క్రితం జరిగిన సంఘటనపై కాంగ్రెస్ పార్టీలో బాధ్యతలు చేపడుతున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ కు ఎలాంటి సంబంధం లేకుండానే స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏం మాత్రం సరి కాదని ఆయన అన్నారు గతంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు నోరు విప్పకుండా ప్రజల సమస్యలు చూసుకుంటు ఉన్నామే తప్ప గతంలో ఉన్న ప్రభుత్వానికి ఏనాడు అనుచిత వాక్యాలు చేయలేమని ఆయన ఆవేదన చెందారు

# భీమారంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 26 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆవరణలో చెన్నూర్ %మీూా% వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ గారి జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. వెనుకబడిన కులాల మీద ఆ పీడన రూపాలు విరుచుకుపడేవి. తమను దొరా అని పిలువని ఉత్పత్తి కులాల స్త్రీల మీద తమ భర్తలను ఉసిగొల్పి, దగ్గరుండి అఘాయిత్యం చేయించేవారు. ఈ భూమినాది.. పండించిన పంటనాది. తీసుకెళ్లడానికి దొరెవ్వడు. నా ప్రాణం పోయాకే ఈ పంట, భూమి మీరు దక్కించుకోగలరు.. అంటూ మాటల్ని తూటాలుగా మల్చుకొని దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలిన తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ గారికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కోటి లోని మహిళా కళాశాల కి చిట్యాల ఐలమ్మ గా నామకరణం చేయడం గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొక్కుల నరేష్ ,బూనేని సుధాకర్ , సూరం శ్యామ్ సుందర్ రెడ్డి , తైనేని రవి, మంతెన సమ్మయ్య ,వడ్లకొండ మల్లేష్ , కోట రమేష్ , జంగిలి గట్టయ్య తది తరులు పాల్గొన్నారు

# ఘనంగా మాజీ జెడ్పిటిసి జన్మదిన వేడుక

**జన్నారం, నవభూమి:-** జన్నారం మండల కేంద్రంలో గురువారం తాజా మాజీ జెడ్పిటిసి ఎర్ర చంద్రశేఖర్ జన్మదిన వేడుకని ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని యువకులు, ప్రజాప్రతినిధులు ఆయన కార్యాలయానికి వచ్చి పుష్పగుచ్చం అందజేసి ఆయనతో కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానని అన్నారు ప్రజల అభిమానాలు తమపై ఉండడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు అన్ని ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకుని నిర్వహించారు.



# కాటారంలో సిపిఎం పార్టీ ప్రథమ మహాసభ

- సిపిఎం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమే ఇకనుంచి ప్రజా సమస్యలపై నూతన పోరాటాలు
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- ఏచూరి లేని లోటు భారత సమాజానికి తీరని లోటు
- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్



**కాటారం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ సిపిఎం పార్టీ కాటారం మండల కమిటీ ఆధ్వర్యంలో కాటారం మండల కేంద్రంలో గురువారం రోజున మండల ప్రథమ మహాసభను బొడ్డు స్మరణ్ అధ్యక్షతన జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరికి సంతాపం ప్రకటించి అనంతరం మహాసభ ను నిర్వహించుకోవడం జరిగింది. ఈ మహాసభకు పార్టీ జిల్లా కార్యదర్శి బందు సాయిల్, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్ లు ముఖ్య అతిథులు గా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి బంధు సాయిలు,పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పోలం రాజేందర్ లు మాట్లాడుతూ సీతారాం ఏచూరి గారు 1974 నుంచి 2024 వరకు పేదల పక్షాన నిలబడ్డ వామపక్ష సూర్యుడని అన్నారు. ఏచూరి గారు యూపీఏ వన్ ప్రభుత్వంలో కీలకపాత్రను పోషించారని అదే విధంగా నేపాల్ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్రను పోషించాడని ఇలా చెప్పుకుంటూ పోతే ఒక ఆర్థిక వేత్తగా, రాజకీయ వేత్తగా దేశానికి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి ఏచూరి అని,ఆయన మరణాంతరం కూడా ప్రజలకు ఉపయోగపడే వైద్య విద్యార్థులకు ప్రయోజనం ఉండాలని తన దేహాన్ని కూడా ఏవిన్స్ హాస్పిటల్ కి దానం చేసిన గొప్ప వ్యక్తిని సిపిఎం పార్టీ కోల్పోయిందని ఏచూరి లేని లోటు భారత సమాజానికి తీరనిదని ఏచూరి ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలియజేస్తూ సంతాపం తెలియజేశారు. అదే విధంగా మండలంలో ఈ మహాసభ జరుపు కోవడం సంతోషించదగ్గ విషయమని సిపిఎం పార్టీ ఎప్పుడూ ప్రజల పక్షమేనని నిత్యం ప్రజాసమస్యల మీద పోరాటాలు నిర్వహిస్తూనే ఉందని పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సింగరేణి లాంటి బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని సింగరేణికి అప్పగించాలని ఎన్నో పోరాటాలను చేసిందని సిపిఎం పార్టీ నేతృత్వంలో ఎంతో మంది పేద ప్రజలకు భూపాలపల్లి పాత ఎర్ర చెరువులో గుడిసెలను వేసి ఎన్నో కష్టనష్టాలను ఓర్చుకొని ఉంటున్న ప్రజలకు ఇప్పటికీ అండగా ఉందని, అందుకే సిపిఎం పార్టీ ప్రజల కడుపు నింపేందుకే పోరాటాలు చేస్తుందని సిపిఎం పార్టీ ఎప్పుడు పేద ప్రజల పక్షాన్నే నిలబడుతుందని ఈ మహాసభ నుంచి కాటారం మండలంలో ప్రజా సమస్యలపై నూతన పోరాటాల వరువడిని సృష్టించి పార్టీని బలోపేతం చేస్తామని అన్నారు. అంతేకాక ప్రజల కోసం పోరాటాలను చేసేందుకు కొన్ని నిర్ణయాలు చేశామని ముఖ్యంగా కాటారం మండలంలో పేదలుగా ఉన్నటువంటి వారిని గుర్తించి అర్హులైన వారికి ప్రభుత్వ ఇళ్ల స్థలాలను కేటాయించాలని, వాటికి పట్టాలను ఇవ్వాలని,అదే విధంగా భూపాలపల్లి లో పేద ప్రజలు వేసుకున్న గుడిసె లకు ప్రభుత్వం వెంటనే పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని, అదే విధంగా కాటారంలో కిరాయలకు ఉంటూ రెంట్ కట్టలేక చిన్నాచితక కూలి చేసుకొని బ్రతుకుతున్న పేద ప్రజలకు తక్షణం ప్రభుత్వం ఇల్లు ఇవ్వాలని, రేషన్ కార్డులను తక్షణమే జారీ చేయాలని, కాటారం మండలంలో రుణమాఫీ జరగని రైతాంగానికి ఎటువంటి ఆంక్షలు లేని నిబంధనలతో రుణమాఫీ ఇవ్వాలని,ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా పేద ప్రజలకు దక్కే విధంగా చూడాలని, కాటారం మండల కేంద్రంగా కలెక్టర్ లాంటి ఆఫీసులో ప్రాతినిధ్యం ఉంది కాబట్టి యువకుల కోసం మినీ స్టేడియం, క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని, పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు దూర ప్రాంతాలకు పోయి చదువు కోవడం కోసం వారెన్నో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, విద్యార్థుల కోసం కాటారం మండల కేంద్రంగా ఎస్సీ ,బీసీ ఎస్ఎంఎస్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని, గృహలక్ష్మిని తక్షణమే అమలు చేయాలని,మండల కేంద్రంలో బెల్ట్ షాపుల నిర్మూలన చేసి అటువైపు దారి మల్లుతున్న యువకులను కాపాడే విధంగా యువకుల్లో అధ్యయనాన్ని పెంచే విధంగా కాటారం మండల కేంద్రంగా చల్లగరిగ లాంటి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని,వీటి ఏర్పాటు కు పార్టీ పోరాటాలను నిర్మించే విధంగా నిర్ణయాలను చేశామని ఈ మహాసభ నుండి సీతారాం ఏచూరి ఆశ స్ఫూర్తిని కొనసాగిస్తూ విద్యార్థి యువజన కార్మిక శ్రామిక రైతాంగ ప్రజల సమస్యలపై నూతన కార్యక్రమాలను రూపొందిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేసే విధంగా కార్యక్రమాలు ఉంటాయని,మండల కేంద్రంలో ఉండే అటువంటి సమస్యలను తక్షణమే సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పరిష్కరించాలని,ఈ రోజు నుంచి సిపిఎం పార్టీ నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్,మండల కమిటీ సభ్యులు ఇస్నమ్మ , మహేందర్, బొడ్డు స్మరణ,మల్లేశ్వరి, బొడ్డు కిషోర్ లతో పాటు పార్టీ శాఖ కార్యదర్శులు శాఖ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొన్న మరమ్మతులు..నేడు పగుళ్లు!!

- ఇటీవల కురిసిన వర్షానికి కొట్టుకుపోయిన చెరువు రోడ్డు
- మరమ్మతులు చేయాలని ఎమ్మెల్యే రామచంద్రు ఆదేశం
- నిర్మాణం చేపట్టిన వారానికే పగుళ్లు
- ఇబ్బడి ముబ్బడిగా మట్టి పోయడంతోనే ఈ ఘటన
- ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ప్రయాస వృథా!
- మరమ్మతు నిధులు నీటి పాలు!?





**కురవి సెప్టెంబర్ 27 నవభూమి:** ఇటీవల కురిసిన భారీ వర్షానికి తెలంగాణ ప్రభుత్వం తక్షణ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసిన విషయం విధితమే. అయితే కురవి పెద్ద చెరువు సీసీ రోడ్డు వర్షానికి కొట్టుకపోవడంతో తక్షణ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే రామచంద్రనాయక్ ఆదేశాలతో మరమ్మత్తుల నిర్మాణం కొరకు పంచాయతీ కార్యాలయం నుండి కొంత నిధులు మంజూరు చేసి మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. రోడ్డు నిర్మించిన వారంలోనే చిన్నపాటి వర్షానికి మట్టి రోడ్డు పూర్తిగా పగుళ్లు వచ్చి ఎప్పుడు కులుతుందోనని సందేహంగానే ఉంది. దీంతో నాణ్యమైన రోడ్డు నిర్మించాల్సిందని తక్షణ నిర్మాణం కొరకు ఏర్పాటు చేసిన నిధులు నీటిపాలైందని పలువురు విమర్శిస్తున్నారు. నిర్మాణమైన వారంలోనే రోడ్డు ఈ విధంగా రోడ్డు నెర్రబారి దర్శనమివ్వడంతో ఇబ్బడి ముబ్బడిగా మట్టి పోసి తూ..తు.. మంత్రంగా మరమత్తు చేసినట్లుగా ఉందని దీంతోనే ఈ నెర్రభారిన ఘటన జరిగిందని విమర్శిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇంకొద్ది రోజుల్లో జరిగే దేవీ నవరాత్రి ఉత్సవాలకు భక్తులకు ఇబ్బందికరంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా గుత్తే దారులు పటిష్టమైన రోడ్డు నిర్మాణం చేపట్టాలని లేనియెడల బాధ్యులపై అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# సీజనల్ వ్యాధులతో ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోండి

### మండల వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్, తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు,



**వీపనగండ్ల సెప్టెంబర్ 27 నవభూమి** వీపనగండ్ల మండల కేంద్రంలోని సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికుల కోసం మరియు ప్రజల కోసం ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, ఆరోగ్య శిబిరం ఏర్పాటుకు ముఖ్య అతిథులుగా హాజరైన మండల తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు, చిన్నంబావి మండల ఎంపీడీవో రమణారావు మాట్లాడుతూ,,, పారిశుద్ధ్య కార్మికుల సేవ చాలా గొప్పదని కార్మికులు ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని వారు సలహా ఇచ్చారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా పనిచేస్తున్న కార్మికులు పారిశుద్ధ్య కార్మికులని కొనియాడారు. అదేవిధంగా ఉమ్మడి మండలాల ప్రజలు ఆరోగ్య శిబిరాన్ని వినియోగించుకోవాలని అదేవిధంగా జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆసుపత్రిలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ,, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడానికి ఈ శిబిరం ఏర్పాటు చేశామని ప్రజలు అందరు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యురాలు డాక్టర్ కరుణశ్రీ, ఎల్ టి వెంకటేష్, మరియు ఏఎన్ఎం సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది, ఆయా గ్రామపంచాయతీ పరిశుద్ధ కార్మికులు, పాల్గొన్నారు.

# విద్యార్థులు దురలవాట్లకు దూరంగా ఉండాలి



**చొప్పదండి, సెప్టెంబర్ 26 (నవభూమి):** కరీంనగర్ సిపి ఆదేశాల మేరకు రుక్మాపూర్ సైనిక్ స్కూల్లో గురువారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆంటీ నార్కోటిక్ బ్యూరో ఎసిపి ఉపేందర్, సిఐ కృష్ణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు చెడు అలవాట్లకు బానిసలు కావద్దని మంచి మార్గంలో పయనించాలని అన్నారు. గంజాయి పెంచడం కానీ దానిని రవాణా చేయడం కానీ లేదా ఏ రూపంలో కూడా దానిని కన్జ్యూమ్ చేయడం గానీ నేరమని హెచ్చరించారు. ఎన్ డి పి ఎస్ ఆక్ట్ ప్రకారం కఠినమైన శిక్షలు విధిస్తారని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా లఘు చిత్రాలు, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చొప్పదండి సిఐ ప్రకాష్ గౌడ్, సైనిక్ స్కూల్ డైరెక్టర్ కల్నల్ కె సి రెడ్డి, ప్రిన్సిపల్ కాళహస్తి , ఎస్ ఐ అనూష, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

**టేకులపల్లి సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిథి:** టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, బానిస విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కళాశాల ప్రిన్సిపాల్ బి సులోచన రాణి కళాశాలలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడం జరిగినది. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా ప్రతిస్పందించి సమస్యల పరిష్కారం సత్వరమే జరగాలని అధికారులకు కోరారు.

# ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన వ్యవసాయ అధికారి

- ఎంఆర్పి ధరలతో కూడిన స్టాకును నోటీసు బోర్డులో పెట్టాలి
- ఎరువులు, విత్తన దుకాణాల లైసెన్సులను షాపులో ప్రదర్శించాలి
- ప్రతి రైతుకు జి .ఎస్టీ బిల్లును ఇవ్వాలి, లేనియెడల చర్యలు తప్పవు
- ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఎరువులు అమ్మాలి
- అధిక ధరలకు విక్రయాలు జరిగితే శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం



**కురవి సెప్టెంబర్ 27 నవభూమి:** ఎరువు, విత్తన దుకాణాదారుల డీలర్లు తమ షాపు లైసెన్స్ లను షాపులో ప్రదర్శించాలని అలాగే ఎంఆర్పి ధరలతో కూడిన స్టాకు వివరాలను షాప్ లో నోటీస్ బోర్డ్ లో పెట్టాలని కురవి మండల వ్యవసాయ అధికారి నరసింహారావు గురువారం అన్నారు. మండలంలోని వివిధ దుకాణాలను తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రైతులందరికీ విధిగా కొనుగోలు చేసిన సరుకులకు సరైన జీఎస్టీ బిల్లులు ఇవ్వాలని ఆధార్ కార్డు ద్వారా మాత్రమే ఎరువులను విక్రయించాలని ఆదేశించారు అధిక ధరలకు విక్రయాలు జరిపినట్లైతే డీలర్ల పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని రైతుల ఎవరైనా తమ దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదు చేస్తే తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. షాపులో ఉంచిన స్టాక్ వివరాలు అమ్మిన వివరాలను రికార్డుల్లో నమోదు చేసి ఎప్పటికప్పుడు వివరాలు అందుబాటులో ఉంచాలని కోరారు





# శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ

- చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న అంబటి వీరభద్రం
- దొరల ఆగడాలను ఎదురొడ్డిన వీర వనిత చాకలి ఐలమ్మ



**కురవి సెప్టెంబర్ 27 నవభూమి:** శ్రమ దోపిడీకి ఎదురొడ్డి నిలిచిన వీరనారి చాకలి ఐలమ్మ ని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు సామాజిక ఆధునిక పరిమాణానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వీరభద్రం అన్నారు. గురువారం మోదుగుల గూడెం గ్రామంలో రజక సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చెన్నూరు వెంకన్న ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. అంతకు మునుపు అంబటి వీరభద్రం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొంగు నడుముకు చుట్టి, కొడవలి చేపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆనాడు నిరంకుశ రజాకార్లను దేష్ముఖ్ లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ వీరవనిత ధైర్య శాలిగా పేరు గాంచిందన్నారు. భూమి కొరకు, భుక్తి కొరకు, వెట్టిచాకిరీ విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు, రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. వెనుకబడిన తరగతుల రజక కులంలో పుట్టిన భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం శ్రమ దోపిడిని అరికట్టేందుకు 75 ఏళ్ల క్రితమే అన్యాయాన్ని ఎదిరించి పోరాడాలని ఆలోచించిన ధీరవనిత వీరనారి ఐలమ్మగా పేర్కొన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా మన సమస్యలకు పరిష్కారం రాబట్టుకోవాలని అన్నారు. రజక సంఘ ప్రతినిధులు కోరిన అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సత్యనారాయణ చారి,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు,కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి అవిరే మోహన్ రావు, జిల్లా నాయకులు బండి శ్రీనివాస్. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులురజనికాంత్ ,సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి వేణు. ఇస్లావత్ సుధాకర్ నాయక్.. కురవి మండల యూత్ నాయకులు కొర్ని అనిల్ , వీరభద్ర స్వామి ఆలయ ధర్మకర్త గడిల బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు కోడి రాములు, గ్రామకార్యదర్శి కందిపాడు బాబు ,సహాయ కార్యదర్శి మాద మల్లయ్య, నల్లెల్ల గ్రామ పార్టీ అధ్యక్షులు బండి మల్లయ్య, గ్రామం యూత్ నాయకులు చింతమల్ల ప్రవీణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాద వెంకన్న రజక నాయకులు పెద్దమనిషి రసమల యాదగిరి, సారకొల్ల పెద్దమనిషి అక్కెనపల్లి వీరయ్య,రాస మల్ల కాశయ్య ,అక్కనపెల్లి మల్లయ్య రసమల్లబిక్షం రాసమల్ల రాంనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## బీసీ సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**జన్నారం, నవభూమి :-** బీ సీ కులాల ఉద్యమ పోరాట సంఘం మండల రజక సంఘం అధ్యక్షుడు ముక్కెర మల్లేష్ ఆధ్వర్యంలో గురువారం చాకలి ఐలమ్మ 129 వ జయంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక మన తెలంగాణ వీర వనిత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం కరీంనగర్ జోన్ కన్వీనర్ కే ఏ నరసింహులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ కోడూరి చంద్రయ్య, మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఆడేపు లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ బాలసాని శ్రీనివాస్ గౌడ్,మోకుదెబ్బ మంచిర్యాల డీవిజన అధ్యక్షుడు ఒల్లాల నరస గౌడ్, మున్నూరు కాపు సంఘం పోనకల్ పట్టణ ఉపాధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ముదిరాజ్ మండల సంఘం ఉపాధ్యక్షుడు రవి, మురళి, రాజబాబు రిటైర్డ్ టీచర్, బి చంద్రయ్య ,పోచ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

### 1,23,690/- రూపాయలు మంజూరు చేయించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**కాటారం,సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన కుదుదుల కృష్ణస్వామి చిన్న పాప అనారోగ్యానికి గుర్రై,ఆర్థిక భారాన్ని మోయలేక వారి పరిస్థితిని తెలంగాణ వెంకటేశ్వర్ రావు కు తెలుపారు.వెంకటేశ్వర్ రావు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన డిప్యూటి సీఎం సిఎం రిలీఫ్ ఫండ్ కింద ఒక లక్ష ఇరువది మూడు వేల ఆరు వందల తొంబాధి రూపాయలు మంజూరు చేయించారు.గురువారం రోజున 1,23,690/- రూపాయల చెక్కును తెలంగాణ వెంకటేశ్వర్ రావు,కూర శ్రీనివాస్ పటేల్ చేతుల మీదుగా బాధిత కుటుంబానికి అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు తెలంగాణ వెంకటేశ్వర్ రావు ,డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## బలపాల గ్రామంలో చోరి

**కురవి సెప్టెంబర్ 27 నవభూమి:** మండలంలోని బలపల గ్రామంలో బుధవారం దొంగతనం జరిగింది. అదే గ్రామానికి చెందిన మోహన్ రావు ఇంట్లో దొంగతనం జరిగినట్లు బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనపై కేసు నమోదు చేసుకుని కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## రుణాల మాఫీ పై రైతులను ఇబ్బందుల పాలు చేస్తే చూస్తూ ఊరుకోము

### ■ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి




**వికారాబాద్ సెప్టెంబర్ 26 నవభూమి జిల్లా ప్రతినిధి-** రుణాల మాఫీ పై రైతులను ఇబ్బందులు గురిచేస్తే చూస్తూ ఊరుకోమని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హెచ్చరించారు గురువారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం నారే గూడెం గ్రామం పూలపల్లి కెనరా బ్యాంకులో311 మంది నిరుపేద రైతులకు గ్రామంలో: నేటి వరకు రుణమాఫీ రాకపోవడం చూస్తుంటే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు వ్యవహరించడం మానుకొని ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయలు వెంటనే మాఫీ జరిగేలా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యమంత్రి ఆదేశించారు 6 గ్యారంటీ పథకాలు పేర్లు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని ఆమె ఆరోపించారు బ్యాంక్ అధికారులు ప్రభుత్వం కొమ్ముకై రైతులపై కక్ష సాధింపు చర్యలు చేయడం సమంజసం కాదని ఆమె హెచ్చరించారు అనంతరం మర్పల్లి మండలం పట్లూరు గ్రామానికి చెందిన ప్రవీణ్, శ్రీను అనే వ్యక్తులను అక్రమంగా అరెస్టు చేసి చితకబాదిన వ్యక్తి ఇంటికి వెళ్లి పరామర్శించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్. బాధితులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి. పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి. ప్రభుత్వాలు శాశ్వతం కాదని ప్రభుత్వానికి అనుకూలంగా పోలీసులు వ్యవహరిస్తే సామాన్య ప్రజలు న్యాయం కోసం ఎవరి వద్దకు వెళ్తారు. అని ప్రశ్నించారు. పోలీసులు వ్యవహార శైలి మార్చుకోకపోతే పై అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని మాజీ మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట మర్పల్లి మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కందాడ నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షుడు అశోక్ మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు బట్టు సుశీల మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు మోహన్ రెడ్డి మాజీ జెడ్పిటిసి మధుకర్ మండల కో ఆప్షన్ సభ్యులు సోహెల్ సయ్యద్ గౌసోద్దీన్ నర్సింలు యాదవ్ రాజు జహంగీర్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు

## యూనివర్సిటీ మహిళా కళాశాల సుబేదారిలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు

**హన్మకొండ సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే. కవిత తెలిపారు. హన్మకొండ లోని యూనివర్సిటీ మహిళా కళాశాల లో బుధవారం చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.మధుశ్రీ, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి మధు శ్రీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ అణగారిన వర్గాల కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలన కు మరియు దొరల పాలనకి వ్యతిరేకంగా పోరాడి భావితరాలకి స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

అలాంటి దీరవనితని ఆదర్శంగా తీసుకుని భావితరాలకి ఆదర్శప్రాయంగా ఉండాలని విద్యార్థులకి హితవు పలికారు. అనంతరం పలువురు అధ్యాపకులు చాకలి ఐలమ్మ యొక్క పోరాటాన్ని గురించి ప్రసంగించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కే కవిత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కే భాగ్యలక్ష్మి, డాక్టర్ జోత్స్న, డాక్టర్ ఏ రవీందర్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ రామ్మోహన్, అన్నపూర్ణ, డాక్టర్ సుజాత, డాక్టర్ సంధ్య, డాక్టర్ కవిత, డాక్టర్ విజయ, డాక్టర్ గూగులోత్ కవిత, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.




## తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డు వివాదంపై దోషులను కఠినంగా శిక్షించాలి

### ■ మండల బీజేవైఎం అధ్యక్షుడు జి ఆశీరెడ్డి

**వికారాబాద్ సెప్టెంబర్ 26 నవభూమి జిల్లా ప్రతినిధి-** పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో శ్రీవారి లడ్డు వివాదంలో బాధ్యులైన వారిని విధుల నుండి తొలగించి కఠినంగా శిక్షించాలని బీజేవైఎం మండల శాఖ అధ్యక్షుడు జి ఆశి రెడ్డి ప్రభుత్వాలను సూచించారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలోనే ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో లడ్డులో జంతువుల కొవ్వు ను వాడుతున్నారని అలాంటి నీచమైన పనికి సహకరించిన వారిని బాధ్యులను వెంటనే విధుల నుండి తొలగించి కఠినమైన శిక్ష విధించాలని ఆయన ఆరోపించారు ఇలాంటి పరిణామాలు జరుగుతుంటే హిందూ దేవాలయాల్లో హిందువుల విశ్వాసం కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన సూచించారు హిందూ జాతీయ మనోభావాలను హిందూ జాతి దెబ్బతీసే విధంగా వ్యవహరించడం సమంజసం కాదని ఆయన హెచ్చరించారు ఇలాంటి పరిణామాలు పునరావృతం కాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కఠినమైన చట్టం తీసుకురావాలని ఆయన సూచించారు



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్



**నర్సాపూర్-నవభూమి:** కొల్చారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మికంగా తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి రికార్డులు, వైద్య సిబ్బంది హాజరు, ఆసుపత్రిలో అందుబాటు ఉన్న మందులు పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయని రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ నవీన్ కుమార్, వైద్యాధికారి రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కళా ఉత్సవ్‌లో విద్యార్థుల్లో దాగివున్న కళా నైపుణ్యాలను ప్రదర్శించడానికి చక్కటి వేదిక

### మండల విద్యాధికారి సత్యనారాయణరావు



**నర్సాపూర్ నవభూమి:** కళా ఉత్సవ్ లో భాగంగా మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ప్రదర్శనలో ఏడు ఉన్నత పాఠశాలల విద్యార్థులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాలను వెలికి తీయటానికి కళా ఉత్సవ్ చక్కటి వేదికని విభిన్న రకాల పాత్రను పోషించి విద్యార్థులు ఆహ్లాదపరిచారని విద్యార్థులు రానున్న రోజుల్లో కళా నైపుణ్యాలతో చదువులో చక్కటి ప్రతిభతో కనబరచాలని ఆకాంక్షించారు. ఏడు విభిన్న రకాల పోటీ ప్రదర్శనలు జరగగా ఇందులో విజేతలు నిలిచిన విద్యార్థులను జిల్లాలో జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ లో పాల్గొనడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, మధుకర్, నరేష్ చారి మండల సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి కుమార్, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇంచార్జ్ ఎంఈఓగా శ్రీనివాస దీక్షితులు

**చొప్పదండి, సెప్టెంబర్ 26 (నవభూమి):** చొప్పదండి మండల ఇన్చార్జి విద్యాధికారిగా శ్రీనివాస దీక్షితులు నియమితులయ్యారు. చొప్పదండి మండలం ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న దీక్షితులుకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించారు. కొత్తపల్లి,రామడుగు, గంగాధర మండలాలకు ఇంచార్జ్ విద్యాధికారిగా వ్యవహరించిన చొప్పదండి ఎం ఈ ఓ వేణు కుమార్ ప్రస్తుతం రామడుగు మండల విద్యాధికారిగా కొనసాగనున్నారు.

## భీమారం మండలం నూతన ఎంపీడీవోని సత్కరించిన ఆఫీస్ సిబ్బంది



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 26 ( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలో ఎంపీడీవో మధుసూదన్ హాజీపూర్ నుండి భీమారం మండలం కు బదిలీపై నూతన ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిపిఓ మరియు ఎంపీ ఓ మండల ఆఫీసు సిబ్బంది మరియు ఈజీస్ సిబ్బంది ఎంపీడీవో గారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ఈసీ టిఏలు పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## గ్రామ నీటి సహాయకుడిగా శిక్షణ కార్యక్రమం

### ముఖ్య అతిథిగా హాజరైన మంచిర్యాల డిపిఓ వెంకటేశ్వర రావు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 26( నవభూమి):** జైపూర్ మండల కేంద్రంలో గల రైతు వేదిక నందు ఆర్ డబ్ల్యుఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23 నుండి గ్రామ మంచి నీటి సహాయకుడు కొరకు ప్రతి గ్రామ పంచాయితీ నుండి ఒక ఎంపీడబ్ల్యు వర్కర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. ఇట్టి శిక్షణ కార్యక్రమం కు గురువారం జిల్లా పంచాయితీ అధికారి డి.వేంకటేశ్వర రావు ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. డిపిఓ వేంకటేశ్వర రావు మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి ఒక్కరూ గ్రామ పంచాయితీ లలో తాగునీటి సరఫరా లో ఎటువంటి లోటుపాట్లు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమ అనంతరం పంచాయితీ అధికారులు స్వచ్ఛత హి సేవ లో భాగంగా నిర్వహించిన శ్రమ దానం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో డిపిఓ వెంకటేశ్వర్లు తో పాటు మండల పంచాయితీ అధికారి శ్రీపతి బాపు రావు, ఎఈ ఆర్ డబ్ల్యుఎస్ ఎ.విద్యాసాగర్ రావు,ట్రైనర్లు,వివిధ గ్రామ పంచాయితీలా ఎం పిడబ్ల్యు వర్కర్లు పాల్గొన్నారు.

## 29న ఖమ్మంలో మాదిగల మేలుకొలుపు యాత్ర

### మాదిగ జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ

**అశ్వాపురం సెప్టెంబర్ 26 నవభూమి:** అశ్వాపురం మండలం,మల్లెమడుగు గ్రామంలో గురువారం మాదిగ జేఏసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి. వెంకటరమణ ముఖ్యనాయకుల సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, జిల్లా యూనిట్ గా తీసుకొని యస్.సి వర్గీకరణ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ చేపడుతున్న మాదిగల మేలుకొలుపు రెండవ షెడ్యూల్డ్ యాత్రను జయప్రదం చేయాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా మాదిగ జేఏసి జిల్లా నాయకులను, కార్యకర్తలను కోరినారు. ఈ కార్యక్రమంలో నందిపాటి సైదులు, నంద్ర నరేష్, గోడ్ల నర్సింహరావు, వీరయ్య, లక్ష్మణ, నాగేశ్వరరావు, పండు పాల్గొన్నారు

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే సీజనల్ వ్యాధులు దరిచేరవు

### కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ప్రతాపగిరి గ్రామంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం స్వచ్ఛత హి సేవ కార్యక్రమంపై అవగాహన







**కాటారం,సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల ప్రతాపగిరి గ్రామంలో గురువారం రోజున ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం ఏర్పాటు చేసి అవసరం ఉన్న వారికి మందులు పంపిణీ చేసారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మురికి గుంట లలో నీరు నిలువ లేకుండ చూసుకోవాలని,దోమలు రాకుండా మెస్ డోర్ లు పెట్టుకోవాలని,సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా, కలరా,చికెన్ గున్యా,టైఫాయిడ్ లాంటి వ్యాధులు రాకుండా అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో కొబ్బరి బోండాలు,ప్లాస్టిక్ కవర్లు, పాత టైర్లు,లేకుండా ఎప్పటి కప్పుడు శుభ్రం చేసు కోవాలని తెలిపారు. వారంలో శుక్ర,మంగళ వారాలు డ్రై డే కార్య క్రమాలు నిర్వహించాలని సూచించారు. త్రాగు నీటిని కాచి వడబోసిన తర్వాతనే త్రాగాలని,జ్వరం వచ్చిన వెంటనే ఆరోగ్య కార్యకర్తను గాని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను గాని సంప్రదించాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అన్ని రకాల జ్వరాలకు రక్త పరీక్షలు ఉచితంగానే చేయ బడుతాయని, ప్రజలందరూ ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో బాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. స్వచ్ఛత హి సేవ పక్షోత్సవాల సంధర్భంగా గ్రామంలో డ్రై డే నిర్వహించి,ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏంఎల్ఏచ్ పి డాక్టర్.తిరుపతి రెడ్డి,హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య,గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్, ఆశా వర్కర్ స్వరూప,గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బిసి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా మాజీ హెల్త్ డైరెక్టర్ గడల

**కొత్తగూడెం సెప్టెంబర్ 26 నవభూమి ప్రతినిధి:** బి సి సాధికారిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు గా మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాసరావు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య పటేల్ గురువారం ఆదేశాలు జారీ చేశారు. బి సి సాధికారిత సంఘం కౌన్సిల్ నిర్ణయం మేరకు బై లా లో పందుపర్చిన నిబంధనలకు అనుగుణంగా గడల శ్రీనివాసరావు ను నియమించినట్లు దేవయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా గడలకు శుభాకాంక్షలు తెలిపారు